సాక్షి తిరుపతి

గురువారం । 11 । ఏప్రిల్ । 2024



ప్రచారం.. ప్రభం'జనం'

జిల్లాలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు.. నేతలు ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు.

- IIలో



రంజాన్ వేడుకలకు సర్వం సిద్ధం

జిల్లావ్యాప్తంగా రంజాన్ వేడుకలకు ఈద్గాలు, మసీదులను ముస్లిం పెద్దలు సిద్ధం చేశారు.

- IIలో



కాషాయ జెండా.. కాసులే అజెండా

తిరుపతి నగరానికి చెందిన ఓ రాజకీయ నాయకుడు తన స్వప్రయోజనాల కోసం అక్రమాలకు పాల్పడుతున్నారు.

- IIలో

న్యూస్‌రీల్

శ్రీవారి దర్శనానికి 8 గంటలు

తిరుమల : తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. క్యూకాంప్లెక్స్‌లో కంపార్ట్‌మెంట్లు ఖాళీగా ఉన్నాయి. మంగళవారం అర్ధరాత్రి వరకు 55, 756 మంది స్వామివారిని దర్శించుకున్నారు. 17,866 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. శ్రీవారికి కానుకల రూపంలో హుండీ ద్వారా రూ. 2.71 కోట్ల ఆదాయం వచ్చింది. టైంస్లాట్ టికెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతోంది. టికెట్లు లేని వారికి 8 గంటల్లో దర్శనం లభిస్తోంది. ప్రత్యేక ప్రవేశ టికెట్లు కలిగిన భక్తులకు 2 గంటల్లో దర్శనమవుతోంది.

ఆదర్శనీయులు అంబేడ్కర్



మాట్లాడుతున్న విక్టర్ ప్రసాద్

తిరుపతి సిటీ : ప్రపంచానికి అంబేడ్కర్ ఆదర్శనీయులని ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్ తెలిపారు. అంబేడ్కర్ ఉత్సవ కమిటీ కన్వీనర్ పి.సుందర్‌రాజు ఆధ్వర్యంలో బుధవారం ఎస్వీయూ సెనేట్ హాల్ వేదికగా అంబేడ్కర్ 133వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన విక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు అంబేడ్కర్ అని కొనియాడారు. రాజ్యాంగాన్ని రచించి రిజర్వేషన్లు, ఓటుహక్కు, మహిళా చట్టాలు, మానవ హక్కుల వంటి ఎన్నో వరాలను మనకు అందించారని వెల్లడించారు. సమసమాజ స్థాపన కోసం అంబేడ్కర్ మార్గాన్ని ఎంచుకోవాలని సూచించారు. వీసీ వి.శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ సమానత్వం కోసం ఆయన చేసి కృషి అభినందనీయమని, విద్యార్థులు ఆయన బాటలో నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు రెడ్డి మోహన్, గిరిరాజు, దివ్య పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా విధులు



మాట్లాడుతున్న డీఆర్‌ఓ పెంచలకిషోర్

తిరుపతి అర్బన్ : ఎన్నికలు సమీపిస్తున్నందున నోడల్ అధికారులు ప్రణాళికాబద్ధంగా విధులు నిర్వర్తించాలని డీఆర్‌ఓ పెంచల కిషోర్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. డీఆర్‌ఓ మాట్లాడుతూ ప్రధానంగా విధులకు సంబంధించి ఎప్పటికప్పుడు నివేదికలు పంపాలని స్పష్టం చేశారు. అనుమానాలు ఉంటే అప్పటికప్పుడే వాటిని నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఎన్నికల నిర్వహణపై వందశాతం అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని తెలిపారు. సమావేశంలో అధికారులు ప్రసాద్‌రావు, దశరథరామిరెడ్డి, సుశీలాదేవి, గీతారాణి పాల్గొన్నారు.

వేటకు విరామం

కోట : సముద్రంలో చేపల వేటను నిషేధిస్తూ మత్స్యశాఖ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎఫ్‌డీఓ రెడ్యానాయక్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 15 నుంచి జూన్ 14 వరకు 61 రోజుల పాటు చేపల వేటకు విరామం ప్రకటించినట్లు వెల్లడించారు. చేపల సంతానోత్పత్తి కాలంలో వేట సాగిస్తే మత్స్య సంపద అంతరిస్తుందన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకూడదని స్పష్టం చేశారు.


ఓటింగ్‌కు గుర్తింపు కార్డు తప్పనిసరి



ప్రవీణ్‌కుమార్, కలెక్టర్

తిరుపతి అర్బన్: సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఓటరు తప్పనిసరిగా గుర్తింపు కార్డు చూపాలని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం 12 రకాల ఫొటో గుర్తింపు కార్డులను చూపించడానికి అవకాశం కల్పించినట్లు వివరించారు.


వేసవి నేపథ్యంలో అప్రమత్తం



ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న అధికారులు

తిరుపతి అర్బన్ : వేసవి నేపథ్యంలో వడదెబ్బకు గురికాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్‌ఓ శ్రీహరి హెచ్చరించారు. బుధవారం తిరుపతి సెంట్రల్ బస్టాండ్‌లో డీపీటీఓ చెంగల్‌రెడ్డితో కలిసి ప్రయాణికులకు ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. డీఎంహెచ్‌ఓ మాట్లాడుతూ పగటి పూట అవసరం ఉంటే తప్ప రోడ్లపైకి రావడం మంచిది కాదని సూచించారు. నీరు, మజ్జిగ, కర్బూజా, దోసకాయలను తీసుకోవాలని కోరారు. చెంగల్‌రెడ్డి మాట్లాడుతూ వేసవి నేపథ్యంలో జిల్లాలోని అన్ని బస్టాండ్లలో ప్రత్యేక చర్యలు చేపట్టామని వెల్లడించారు.

ఆయువు పోసే ఆరోగ్యశ్రీ



ప్రజారోగ్య పరిరక్షణకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యమిచ్చారు. అందులో భాగంగా తొలుత వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారు. పేదల పాలిట అపర సంజీవనిగా పేరుపొందిన 'వైఎస్సార్ ఆరోగ్యశ్రీ' సేవలను మరింత విస్తృతం చేస్తూ ప్రత్యేక కార్యాచరణ చేపట్టారు. పథకం పరిమితిని సైతం రూ.25లక్షలకు పెంపుదల చేసి దేశానికే దిశానిర్దేశం చేశారు. ఆదర్శవంతంగా అమలవుతున్న ఆరోగ్యశ్రీ కింద కోట్లాది రూపాయలు వెచ్చించారు. వేలాది మంది నిరుపేదలకు ఆయువు పోశారు.



- పేదల పాలిట అపర సంజీవనిగా విశిష్ట పథకం
- ప్రజారోగ్య రక్షణే పరమావధిగా వైఎస్సార్ ఆరోగ్యశ్రీ సేవలు
- ఒక్క సత్యవేడు నియోజకవర్గంలోనే 10,661 మంది లబ్ధిదారులు
- చికిత్సల నిమిత్తం రూ.34.96 కోట్లు వెచ్చించిన ప్రభుత్వం

సత్యవేడు నియోజకవర్గంలో ఆరోగ్యశ్రీ వివరాలు

మండలం	చికిత్స పొందిన వారు	ఖర్చు చేసిన మొత్తం (రూ.లో)
కేవీబీపురం	2,047	7,07,54,581
నారాయణవనం	1,784	6,03,26,420
బీఎన్‌కండ్రిగ	1,468	5,08,63,691
వరదయ్యపాళెం	1,619	6,46,54,294
సత్యవేడు	1,585	5,25,57,604
నాగలాపురం	967	35,33,000
పిచ్చాటూరు	1,191	4,70,09,037
మొత్తం	10,661	34,96,98,627

వరదయ్యపాళెం : ప్రతి ఒక్కరికీ ఆరోగ్య భాగ్యం కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేసింది. పేదలు సైతం కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్యం పొందేందుకు వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం కింద వెసులుబాటు కల్పించింది. గత టీడీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిన మహోన్నత పథకానికి పునరుజ్జీవం పోసింది. ఆరోగ్యశ్రీ కార్డు పరిమితిని రూ.25లక్షలకు పెంచడమే కాకుండా, మరిన్ని వ్యాధులను కూడా ఈ పథకం పరిధిలోకి తీసుకువచ్చింది. ఈ క్రమంలోనే సత్యవేడు నియోజకవర్గంలోని వరదయ్యపాళెం, బీఎన్‌కండ్రిగ, కేవీబీపురం, పిచ్చాటూరు, నారాయణవనం, నాగలాపురం, సత్యవేడు మండలాల్లో 10,661 మందికి వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా వైద్యసేవలు అందించింది. ఇందు కోసం రూ.34,96,98,627 కోట్లు ఖర్చు చేసింది. పేదల ఆరోగ్య రక్షణకు ఈ స్థాయిలో ప్రాధాన్యత ఇచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి ప్రజానీకం కృతజ్ఞతలు చెబుతోంది.

చిన్నారి గుండెకు భరోసా



మాది నిరుపేద కుటుంబం. నా భర్త చందు ఓ ప్రైవేట్ పరిశ్రమలో పనిచేస్తాడు. మా బిడ్డ జాన్ వివన్‌కు పుట్టిన సమయంలోనే గుండెకు చిల్లు ఉన్నట్లు వైద్యులు తెలిపారు. వెంటనే ఆపరేషన్ చేయాలని చెప్పడంతో రెండు వారాల క్రితం తిరుపతి స్విమ్స్‌లో బిడ్డను చేర్పించాం. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.3లక్షలు మంజూరు చేయడంతో శస్త్రచికిత్స చేశారు. ప్రస్తుతం చిన్నారి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉంది. జగనన్న అమలు చేస్తున్న ఆరోగ్య శ్రీ పథకం మా చిన్నారి గుండెకు భరోసా ఇచ్చింది. - ఢిల్లీప్రియ, రాచర్ల దళితవాడ, వరదయ్యపాళెం మండలం

పేదలకు అండ



నేను వృత్తి రీత్యా డ్రైవర్‌ని. ఇటీవల కిడ్నీ సమస్య తలెత్తింది. వైద్యం నిమిత్తం చెన్నైకు వెళ్లా. అక్కడి డాక్టర్లు పరీక్షించి కిడ్నీలో రాళ్లు ఉన్నాయని, తక్షణమే శస్త్రచికిత్స చేయాలని తెలిపవపారు. ఆపరేషన్‌కు రూ.3.5లక్షలు ఖర్చవుతుందని వెల్లడించారు. ఆర్థికంగా నాకు స్తోమత లేకపోవడంతో తిరిగి తిరుపతిలోని ఓ ఆస్పత్రిలో చేరా. ఆరోగ్యశ్రీ ద్వారా ఆపరేషన్ చేయించుకున్నా. ఇందుకు అవసరమైన నగదు ప్రభుత్వమే చెల్లించింది. పేదలకు అండగా నిలబడి, ఒక్క రూపాయి ఖర్చు లేకుండా వైద్యం చేయించిన జగనన్న ప్రభుత్వానికి రుణపడి ఉంటా.

- ఉదయ్ కుమార్, నాగలాపురం

జగనన్నకు రుణపడి ఉంటాం



నాయీబ్రాహ్మణ సామాజికవర్గానికి చెందిన నేను స్థానిక వేంకటేశ్వరస్వామి ఆలయంలో కళాకారుడిగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నా. అక్కడ ఇచ్చే రోజువారీ కూలి డబ్బులు పొట్టపోషణకు సరిపోక, సెలూన్ ఏర్పాటు చేసిన ఉపాధి పొందుతున్నా. ఈ తరుణంలో నాకు అనారోగ్యం సమస్య తలెత్తింది. తిరుపతిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిని సంప్రదిస్తే గుండె సంబంధిత వ్యాధిగా నిర్ధారించారు. బంధుమిత్రుల సూచన మేరకు కర్ణాటకలోని కోలార్ ఉన్న మెడికల్ కళాశాలలో వైద్యం కోసం చేరాను. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం కింద అక్కడ నాకు శస్త్రచికిత్స చేశారు. ఇందుకోసం అయిన రూ.4లక్షలను ప్రభుత్వమే సదరు ఆస్పత్రికి చెల్లించింది. నేను కోలుకునే వరకు కుటుంబం జరిగేందుకు జీవనభృతి కింద నాకు రూ.10వేలు అందించింది. మాలాంటి నిరుపేదలకు ఆయువు పోస్తున్న జగనన్నకు రుణపడి ఉంటాం.

- గోపి, బీసీ కాలనీ, నారాయణవనం

ముఖ్యమంత్రి మేలు మరువలేం



భర్తను కోల్పోయిన నేను 6 నెలల క్రితం అనారోగ్యానికి గురయ్యా. వైద్యులు పరీక్షించి గుండెకు సంబంధించి వ్యాధి అన్నారు. తక్షణమే తిరుపతిలోని స్విమ్స్ ఆస్పత్రిలో చేరా. అక్కడ ఆరోగ్యశ్రీ కింద అన్ని పరీక్షలు చేశారు. శస్త్రచికిత్స లేకనే రోజువారీ మందుల ద్వారా నయమవుతుందని సూచించారు. అప్పటి నుంచి నిత్యం మందుల వాడుతున్నా. నాకు ఇద్దరు కుమారులున్నా వారి ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రం. రోజూ కూలికి వెళితే కానీ పూట గడవదు. ఈ క్రమంలో నాకు వచ్చిన వ్యాధికి ఆస్పత్రి వారు వేసిన రూ.80వేలు బిల్లును ప్రభుత్వమే భరించింది. పేద కుటుంబాలకు అండగా నిలబడి ఆదుకుంటున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మేలు మరువలేం.

- సరోజమ్మ, ఏఎంపురం, సత్యవేడు మండలం

కార్పొరేట్ ఆస్పత్రిలో వైద్యం



నాకు రెండు కళ్లకు శుక్లాలు రావడంతో చూపు మందగించింది. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా తిరుపతిలోని అరవింద ఆస్పత్రిలో రెండు కళ్లకు ఉచితంగా ఆపరేషన్ చేయించుకున్నా. ఇప్పుడు నా కంటిచూపు మెరుగైంది. ఆరోగ్యశ్రీ పథకం లేకుంటే నాలాంటి పేదవాళ్లకు వైద్యం అందే పరిస్థితే లేదు. జగనన్న పుణ్యమా అని కార్పొరేట్ ఆస్పత్రిలో చేరి నాణ్యమైన వైద్యం చేయించుకున్నా. ఇలా ప్రజలకు ఉత్తమ సేవలు అందించే పాలకులే మనకు కావాల్సింది.

- నూకరాజు, బుచ్చినాయుడుకండ్రిగ

ఆపదలో ఆదుకుంది



ఆపద సమయంలో వైఎస్సార్ ఆరోగ్య శ్రీ పథకం ఆదుకుంది. మాది రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితి. చేపల విక్రయంతోనే జీవనం. 2022 జనవరి 15వ తేదీన నాగలాపురం మండలం నందనం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో నా కాలు విరిగింది. వెంటనే తిరుపతిలో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. ఆరోగ్య శ్రీ ద్వారా ఆపరేషన్ చేసి రాడ్డు అమర్చారు. చికిత్సకు అయిన మొత్తం రూ.75వేలను ఆరోగ్య శ్రీ కింద ప్రభుత్వమే భరించింది. ఇంటికి వచ్చేందుకు అయ్యే రవాణా ఖర్చు సైతం అందించింది. మా కుటుంబ పోషణ నిమిత్తం మరో రూ.10 వేలను నా వ్యక్తిగత ఖాతాకు జమ చేసింది. ఆరోగ్య శ్రీ పథకం కింద నా జీవితాన్ని నిలబెట్టిన ముఖ్యమంత్రి జగనన్నకు ఎప్పటికీ కృతజ్ఞతతో ఉంటాం. - సాలమ్మ, మత్స్యకార్మికురాలు, గాంధీనగర్, పిచ్చాటూరు

ఆరోగ్యశ్రీ వల్లే ప్రాణాలతో ఉన్నా



నేను ఒకప్పుడు వ్యవసాయ కూలీని. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో ఓసారి కీళ్లవాతం రావడంతో తిరుపతిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ కింద వైద్యం చేయించుకున్నాను. డాక్టర్ సలహా మేరకు అప్పటి నుంచి పనికి వెళ్లకుండా ఇంట్లోనే ఉంటున్నా. నా భార్య కూలి పనికి వెళితే కానీ పూట గడవని పరిస్థితి మాది. ఈ క్రమంలో రెండేళ్ల క్రితం నాకు కిడ్నీ సమస్య తలెత్తింది. మళ్లీ ఆరోగ్యశ్రీ ద్వారా తిరుపతిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో కిడ్నీలకు శస్త్రచికిత్స చేశారు. గత ఏడాది గుండెపోటు రావడంతో ఆపరేషన్ చేశారు. ఇందుకు రూ.2లక్షలు అయితే ప్రభుత్వమే చెల్లించింది. మూడు పర్యాయాలు తలెత్తిన ఆరోగ్య సమస్యలన్నీ ఖర్చుతో కూడుకున్నవే. అన్నిసార్లూ ఆరోగ్యశ్రీనే ఆదుకుంది. - రవీంద్రరెడ్డి, ఏఎంపురం, సత్యవేడు మండలం

ఉచితంగా మందులు



నేను రోజువారీ కూలీని. రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితి నాది. గత ఏడాది ఆకస్మాత్తుగా గుండెపోటుకు గురయ్యా. పీహెచ్‌సీ వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం తిరుపతిలోని స్విమ్స్‌లో చేరా. అక్కడ ఆరోగ్యశ్రీ ద్వారా అన్ని పరీక్షలు చేసి గుండెకు ఆపరేషన్ చేయాలని చెప్పారు. ఇందుకోసం అయిన మొత్తం ఖర్చు రూ.2.5లక్షలను ప్రభుత్వం మంజూరు చేయడంతో వెంటనే నాకు శస్త్రచికిత్స చేశారు. ఇప్పుడు ఆరోగ్యంగా ఉన్నా. మందులు సైతం ఉచితంగా అందిస్తున్నారు.

- గాండిబన్, అదవి కొడియంబేడు, నాగలాపురం మండలం

వైఎస్సార్‌సీపీలో ఫుల్ జోష్..!

- టీడీపీ నుంచి కొనసాగుతున్నవలసలు
- పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యేలు, అభ్యర్థులు



పార్టీలో చేరిన నేతలతో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి



కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

తిరుపతి రూరల్ : జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి వలసలు కొనసాగుతున్నాయి. అందులో భాగంగా బుధవారం చిన్నగొట్టిగల్లు మండలం కుమ్మరపల్లె పంచాయతీకి చెందిన టీడీపీ కార్యకర్తలు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సమక్షంలో పార్టీ కండువాలు కప్పుకున్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని భరోసా కల్పించారు. పార్టీలో చేరిన వారిలో బావాజీ, ఎస్.కరీముల్లా, రసూల్, మస్తాన్ తదితరులు ఉన్నారు.

శ్రీకాళహస్తిలో..

శ్రీకాళహస్తి: ఏర్పేడు మండలం బీజేపీ మాజీ అధ్యక్షుడు గాండ్ల శివకుమార్, రాజులకండ్రిగ గ్రామానికి చెందిన టీడీపీ యువత బుధవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో గిరిధర్‌రాజు, శశి, సాయికుమార్, తులసీరామ్, జ్ఞానప్రకాష్, అజయ్‌కుమార్, రాజీ తదితరులున్నారు. కార్యక్రమంలో కిషోర్‌రెడ్డి, కూనాటి రమణయ్యయాదవ్, శివయ్య, చెంగల్‌రాజు, నాగార్జునరెడ్డి, బత్తిశెట్టి, రాజేంద్ర, జనార్దన్‌రాజు, మణిరాజు, సుబ్బరాజు, మురగయ్య, నరేష్, గంగయ్యయాదవ్, మధుయాదవ్, రాజశేఖర్ పాల్గొన్నారు.



వైఎస్సార్‌సీపీలో చేరిన నేతలతో నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

200 కుటుంబాలు చేరిక

సైదాపురం : మండలంలోని తురిమెర్ల గ్రామంలో టీడీపీకి చెందిన 200 కుటుంబాల వారు వైఎస్సార్‌సీపీలో చేరారు. వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. బట్టేపాటి దయాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ తీర్థం పుచ్చుకున్న నేతలు మాట్లాడుతూ రామ్‌కుమార్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. పార్టీలో చేరిన వారిలో కర్ణం అశోక్, మారు రామిరెడ్డి, ముంగర వెంకటేశ్వర్లు, పసపల చిన్నయ్య, ఉదయగిరి గాంధీ, ప్రకాష్, శ్రీనివాసులు, సతీష్, మనికంఠ, పెంచలయ్య, జానా రాజగోపాల్, తలమాల దొరస్వామి, ఏటూరు శ్యామ్‌సుందర్‌రెడ్డి, ఏటూరి మల్లికార్జున్‌రెడ్డి, బొలిగర్ల ప్రసాద్‌తో పాటు అనంతమడుగు గ్రామానికి చెందిన లేబాక శివకృష్ణ, లేపాక పెంచలయ్య, తమ్మల వెంకటశేషయ్య ఉన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు మన్నారపు రవికుమార్, నేతలు ప్రభాకర్‌రెడ్డి, యేటూరి బుజ్జిరెడ్డి, ఎరమాకులు శ్రీనివాసులరెడ్డి, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

తిరుపతి నగరంలో..

తిరుపతి మంగళం : తిరుపతి పద్మావతీపురంలోని ఎమ్మెల్యే నివాసం వద్ద కార్పొరేటర్ తిరుత్తణి శైలజ, దొరైరాజ్, కృష్ణచైతన్యయాదవ్ ఆధ్వర్యంలో 32వ డివిజన్‌కు చెందిన టీడీపీ నేతలు మునిరాజమ్మ, ధీరజ్ యాదవ్‌తో పాటు మరో 50మంది వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ రెడ్డి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ తిరుపతి అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న అభినయ్‌రెడ్డిని గెలిపించుకునేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తామని స్పష్టం చేశారు. కూటమిని కూల్చేందుకు కృషి చేస్తామని తెలిపారు.



టీడీపీ నేతలను పార్టీలోకి ఆహ్వానిస్తున్న భూమన అభినయ్‌రెడ్డి

తిరుపతి రూరల్‌లో..

తిరుపతి రూరల్ మండలం పాతకాల్వకు చెందిన టీడీపీ నాయకుడు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు సుబ్రమణ్యంయాదవ్ వైఎస్సార్‌సీపీలో చేరారు. చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆయనకు కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విడదల మాధవరెడ్డి, ఉప సర్పంచ్ ప్రకాష్, సీనియర్ నేత మాకిరెడ్డి అరుణ్ పాల్గొన్నారు.



సుబ్రమణ్యంయాదవ్‌కు కండువా వేస్తున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి





క్లుప్తంగా

కాలువలో గుర్తు తెలియని మృతదేహం



రామచంద్రాపురం: మండలంలోని తిరుపతి–పచ్చికాపల్లం ప్రధాన రహదారిపై సంజీవరాయపురం వద్ద కాలువలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం (సుమారు45) బుధవారం లభ్యమైంది. స్థానికుల సమాచారం మేరకు ఎస్ఐ చిరంజీవి తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పుత్తూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి మృతి

తడ: జాతీయ రహదారిపై బుధవారం జరిగిన ప్రమాదంలో పూడి గ్రామానికి చెందిన సెల్వదొరై(60) అనే వృద్ధుడు మృతి చెందాడు. వివరాలు.. సెల్వదొరై రోడ్డు దాటుతుండగా చెన్నై నుంచి నెల్లూరు వైపు వెళుతున్న ఐషర్ వాహనం ఢీకొంది. క్షతగాత్రుడిని మెరుగైన వైద్యం కోసం చెన్నైకు తరలిస్తుండగా మార్గం మధ్యలో మరణించాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరసింహారావు తెలిపారు.

వడదెబ్బతో వ్యక్తి మృతి



శంకరయ్య మృతదేహం

ఏర్పేడు : మండలంలోని పెద్దఅంజిమేడులో బుధవారం వడదెబ్బతో వ్యక్తి మృతి చెందాడు. వివరాలు.. గ్రామానికి చెందిన వల్లపు శంకరయ్య (57) పొలాల్లోని ఎండుగడ్డిని కూలీలతో మోపులు కట్టించి సాయంత్రం ఇంటికి చేరుకున్నాడు. కొంతసేపటికి అస్వస్థతకు గురయ్యాడు. ఆస్పత్రికి తరలించేలోపే మరణించాడు. ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత కుటుంబం కోరుతోంది.

ప్రచారం.. ప్రభంజనం

జిల్లాలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు.. నేతలు ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇంటింటికీ వెళ్లి ఆశీర్వదించాలని అభ్యర్థిస్తున్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నకు అండగా నిలవాలని కోరుతున్నారు. చంద్రబాబు మాయమాటలకు మోసపోవద్దని హెచ్చరిస్తున్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ప్రజా ప్రభుత్వానికి మద్దతు పలకాలని విన్నవిస్తున్నారు. ఈ క్రమంలో జనం సైతం వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు.. నేతలకు నీరాజనం పడుతున్నారు. అడుగడుగునా అపూర్వ స్వాగతం పలుకుతున్నారు. సుపరిపాలనకు సానుకూలంగా స్పందిస్తున్నారు.

- ప్రచారంలో స్పీడ్ పెంచిన వైఎస్సార్‌సీపీ
- ఇంటింటికీ వెళ్లి ఓటర్లతో మమేకం
- ఆశీర్వదించాలని అభ్యర్థన
- అడుగడుగునా ప్రజల నీరాజనం



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, మేయర్ శిరీష



పాదయాత్రలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

తిరుపతి మంగళం: అబద్ధాలు, ద్రోహం, వంచనతో రాజకీయాలు చేసిన చంద్రబాబు చరిత్ర ఈ ఎన్నికలతో సమాప్తం అవుతుందని టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి స్పష్టం చేశారు. బుధవారం తిరుపతిలోని 1, 30వ డివిజన్లలో కార్పొరేటర్లు ఆదం రాధాకృష్ణారెడ్డి, కల్పనాయాదవ్ ఆధ్వర్యంలో మేయర్ శిరీషతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న అధికారంలోకి రాగానే సచి వాలయ వ్యవస్థను తీసుకొచ్చి లక్షల మంది యువతకు ఉద్యోగాలు కల్పించారన్నారు. వలంటీర్ల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేదల ఇంటి వద్దకే అందించారని తెలిపారు. అలాంటి వలంటీర్లను దుర్మార్గులుగా చిత్రీకరించిన దుష్టులు చంద్రబాబు, పవన్‌కల్యాణ్ అని మండిపడ్డారు. వలంటీర్ వ్యవస్థనే రద్దు చేయాలన్న చంద్రబాబు తాను అధికారంలోకి వస్తే వలంటీర్లకు రూ. 10వేలు వేతనం ఇస్తానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. చంద్రబాబు మాయమాటలను అటు ప్రజలు, ఇటు వలంటీర్లు నమ్మేస్థితిలో లేరని చెప్పారు. జగనన్న అందించిన సంక్షేమం, తిరుపతిలో అభినయ్ చేసిన అభివృద్ధి వైఎస్సార్‌సీపీ గెలుపునకు నాంది పలుకుతాయన్నారు. యువ నాయకుడు అభినయ్‌ని నగర ప్రజలు ఆశీర్వదించి ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అభినయ్‌ని ఎమ్మెల్యేగా గెలిపిస్తే అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. కార్యక్రమంలో టౌన్‌బ్యాంక్ చైర్మన్ కేతం జయచంద్రారెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ రామచంద్రారెడ్డి, ఎస్సీసెల్ రాష్ట్ర అధ్యక్షుడు కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నైనారు మధుబాల, కార్పొరేటర్లు రామస్వామి వెంకటేశ్వర్లు, బోకం అనీల్‌కుమార్, వార్డు అధ్యక్షుడు సాయిరెడ్డి, కుప్పయ్య, షేక్ ఇమ్రాన్‌బాషా, పార్టీ నాయకులు ఆదం సుధాకర్‌రెడ్డి పాముల రమేష్‌రెడ్డి, తిరుమలరెడ్డి, వెంకటరెడ్డి, దొడ్డారెడ్డి మునిశేఖర్‌రెడ్డి, తాతారెడ్డి, రవీంద్రారెడ్డి, జీవరత్నంరెడ్డి, బుజ్జిరెడ్డి, బలరాంరెడ్డి, గిరిధర్‌రెడ్డి, బాబూయాదవ్, సిద్ధయ్య, శ్రీనివాసులు, రవీంద్రనాథ్‌రెడ్డి, బండి మణి, కన్నయ్య, రావూస్, మురళీయాదవ్, లోకేష్, షర్మిల, ఇస్మాయిల్, ప్రసన్న, గల్లా కవిత పాల్గొన్నారు.

ప్రజల భిక్షతో గెలిచా.. కష్టకాలంలో తోడుగా నిలిచా

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి ప్రజల భిక్షతో గెలిచానని, కష్టకాలంలో తోడుగా నిలిచానని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ప్రజా ఆశీర్వాద పాదయాత్రలో భాగంగా బుధవారం 1 నుంచి 5వ వార్డు వరకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఘనస్వాగతం లభించింది. భారీ గజమాలతో జనం నీరాజనాలు పలికారు. వీఎంపల్లెకు చెందిన మహిళలు దిష్టి తీశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అందించిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ఆశీర్వదించాలని కోరారు. ఎమ్మెల్యేగా తనకు, ఎంపీగా గురుమూర్తికి ఓట్లు వేసి గెలిపించాలని విన్నవించారు. వీఎంపల్లె ప్రజల అభ్యున్నతికి చిత్తశుద్ధితో కృషిచేశామని, మరింతగా అభివృద్ధి చేసేందుకు కట్టుబడి పనిచేస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు గంగయ్య, మునెయ్య, చిరంజీవి వైఎస్సార్‌సీపీలో చేరారు. ఎమ్మెల్యే వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం భాస్కరపేటలో ఆయన పర్యటించారు. చేనేతలతో సమావేశం నిర్వహించారు. నేతన్నకు నాలుగేళ్లుగా నేతన్న నేస్తం ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు. వారిని ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు జగనన్న తోడుగా ఉన్నారని తెలిపారు. ఈ క్రమంలోనే కాసాగార్డెన్, ఏనుగుల గుంట, తదితర ప్రాంతాల్లో ఎమ్మెల్యే ప్రచారం చేపట్టారు. తెట్టు కూడలి 5వ వార్డుకు చేరుకుని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. రాజకీయాల్లోకి ప్రజల అండదండలతో వచ్చానని తెలిపారు. మీ అందరి భవిష్యత్తుకోసం కృషి చేస్తామని చెప్పారు. శ్రీకాళహస్తి అంటే తనకు పిచ్చిప్రేమని, పట్టణాభివృద్ధి కోసం జీవితాంతం కట్టుబడి ఉంటానని వెల్లడించారు. తన భార్య రేణిగుంటలో, కుమార్తె శ్రీకాళహస్తి మండలంలో పర్యటిస్తున్నారని, ఎవరికి ఏ కష్టం వచ్చినా వెంటనే స్పందిస్తామని వివరించారు. మరోసారి అవకాశం ఇస్తే ప్రజలకు మరింత సేవ చేసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వరాలయ కమిటీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఆర్టీసీ వైస్ చైర్మన్ మిద్దెల హరి, నేతలు గుమ్మడి బాలకృష్ణయ్య, జనార్దన్‌రావు పవార్, పగడాల రాజు, బర్రి హేమభూషణ్‌రెడ్డి, వాసుదేవనాయుడు, లోకేష్‌యాదవ్, వయ్యాల కృష్ణారెడ్డి, పసల సుమతి దంపతులు, పసల కుమార్, సురేష్, కృష్ణయ్య, రవి, సాయి, వినోద్, ఈశ్వరయ్య, వెంకటాచలం, రమణ, మనోహర్, వెంకటేశ్వర్లు, రాజేంద్ర, నరేంద్ర, యుగంధర్‌రెడ్డి, సుధాకర్, జగదీశ్వరయ్య, జయరామయ్య, చంద్ర, రామచంద్ర, పఠాన్ ఫరీద్, గరికపాటి చంద్రశేఖర్, మున్నా, అమాన్, శంకర్‌రాజు, గిరి, పంతులు, శంకర్ పూల కృష్ణ మూర్తి, ప్రమీలమ్మ, సాగిరాబీ పాల్గొన్నారు.



కందువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే తదితరులు

చంద్రబాబు మాటలు నమ్మొద్దు



ఊటుకూరు రోడ్ షోలో ప్రసంగిస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

సైదాపురం : ఎన్నికల ముందు చంద్రబాబు చెప్పే మాయమాటలను ఎవరూ నమ్మవద్దని వైఎస్సార్‌సీపీ వెంకటగిరి అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని దేవరవేమూరు, కట్టబడిపల్లె, గిద్దలూరు, పరసారెడ్డిపల్లె, గోవిందపల్లె, తురిమెర్ల, ఊటుకూరు, ఆదూరుపల్లెలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అడుగడుగునా ఆయనకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. మండుటెండను సైతం లెక్క చేయకుండా రోడ్ షోలో పాల్గొన్నారు. నేదురుమల్లి మాట్లాడుతూ 2019 ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతిహామీ నెరవేర్చామని, మరో అవకాశమిస్తే మరింత మేలు చేకూరేలా జగనన్న పాలన సాగిస్తారని వెల్లడించారు. 2014 ఎన్నికల్లో చంద్రబాబు 600 హామీలిచ్చి ఒక్కటీ సరిగ్గా నెరవేర్చిన పాపాన పోలేదన్నారు. వెంకటగిరి నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో సుమారు 76వేల ఇళ్లకు వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించామన్నారు. నిత్యం ప్రజల కోసం శ్రమించే వైఎస్సార్‌సీపీకి రోజురోజుకూ ఆదరణ పెరుగుతోందని తెలిపారు. నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీ సాధించి జగనన్నకు కానుకగా అందించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ రవికుమార్, నేతలు రామ్‌గోపాల్‌రెడ్డి, బండి వెంకటేశ్వర్లురెడ్డి, వైస్ ఎంపీపీ తిరకాల భాస్కర్, కంభం విజయ్‌భాస్కర్‌రెడ్డి, గజ్జెల రాఘవరెడ్డి, రాధాకృష్ణారెడ్డి, మస్తాన్‌రెడ్డి, బట్టేపాటి దయాకర్‌రెడ్డి, శేఖర్‌గౌడ్ ,జడపల్లి మల్లికార్జున్, విశ్వనాథ్, సుబ్బారావు, షాకీర్, తాళ్లపాక రాఘవరెడ్డి, ఆదిశేషయ్యానాయుడు, ఊటుకూరు సర్పంచ్ పెంచలయ్య పాల్గొన్నారు.

అందుబాటు ధరలో ఉద్యోగప్రకటన అద్భుతమైన స్పందన...
సాక్షి
APPOINTMENTS
ఉద్యోగావకాశములు
మీ ఎంపికకు సులువైన మార్గం
ప్రతి మంగళ, శుక్రవారం సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం సంప్రదించండి.
SAKSHI 99122 20586 99516 02971

డివైడర్‌ను ఢీకొన్న కారు


– యువకుడి మృతి

పూతలపట్టు: మండలంలోని కిచ్చెనగారిపల్లి వద్ద జాతీయ రహదారిలో బుధవారం కారు డివైడర్‌ను ఢీకొంది. దీంతో యువకుడు మృతిచెందాడు. సీఐ సుదర్శన ప్రసాద్ కథనం మేరకు.. తిరుపతి లక్ష్మీపురం సర్కిల్‌కు చెందిన రాజేంద్రరెడ్డి కుమారులు వివేక్‌రెడ్డి, దీపక్‌రెడ్డి(16) బుధవారం ఉదయం తిరుపతి నుంచి బెంగళూరుకు కారులో బయలుదేరారు. మార్గమధ్యంలో పూతలపట్టు మండలం కిచ్చెనగారిపల్లి వద్ద జాతీయ రహదారిలో కారు డివైడర్‌ను ఢీకొంది. దీంతో ఇద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు అక్కడికి చేరుకుని వారిని చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ దీపక్‌రెడ్డి మృతి చెందాడు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రంజాన్ వేడుకలకు సర్వం సిద్ధం



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ముస్లిం మత పెద్దలు



ప్రార్థనలకు సిద్ధమైన ఈద్గా మైదానం

తిరుపతి కల్చరల్ : పవిత్ర రంజాన్ వేడుకలను గురువారం ముస్లిం సోదరులు అత్యంత పవిత్రతతో, భక్తిశ్రద్ధలతో జరుపుకోనున్నారు. నెల రోజుల పాటు నియమ నిష్టలతో ఉపవాస దీక్షలు చేసి చివరి రోజు నెలవంకను దర్శించుకొని సామూహిక నమాజ్ ప్రార్థనలు నిర్వహించనున్నారు. ఈ క్రమంలో జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ఈద్గాలు, దర్గాలు సిద్ధమయ్యాయి. రంజాన్ సందర్భంగా ఎస్వీయూ సమీపంలోని ఈద్గా మైదానంలో గురువారం ఉదయం 9.30 గంటలకు ముస్లింల ఈదుల్ ఫితర్ ప్రత్యేక నమాజు ప్రారంభం కానుంది. ఎన్నికల కోడ్ ఉన్న కారణంగా మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేసేందుకు నిరాకరించారు. అయితే ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, భూమన అభినయరెడ్డి స్పందించి మైదానంలో సౌకర్యాలు కల్పించారు. ఏర్పాట్లను ఈద్గా అధ్యక్షుడు ఎస్.ఖాదర్‌భాషా, ప్రభుత్వ ఖాజీ సయ్యద్ షఫీ అహ్మద్ ఖాద్రి, హిందూస్థానీ రఫీ, గఫూర్, చాంద్‌భాషా, నిషార్, చోటా చాంద్‌బాషా పర్యవేక్షించారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

■ అడ్మిషన్స్ FAST TRACK: (ఇంటర్/ డిగ్రీ/ డిప్లొమా /బీటెక్ ఫెయిల్) ఇండియా/UK/ USA/ యూరప్‌లో MS/MBA/MBBS/LLB/PG/ PHD/ పార్ట్‌టైమ్/నర్సింగ్ చేసే అవకాశం. 7993080885

DIRECT FINAL YEAR
■ Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT, B.Tech, Diploma, MA, M.Com, M.Sc, MBA, MCA Regular/lateral entry.9381287629

MUSIC & DANCE
■ లక్ష్మీ మ్యూజిక్ స్కూల్‌లో Vocal, Violin, Key Board, Guitar, Dance, Acting & అన్నమయ్య కీర్తనలు నేర్పబడును. Comfort Times, Online Classes also. 9381287629.

Real Estate

BUILDING FOR SALE
■ తిరుపతి STVనగర్ G+3 రిజిస్టర్డ్ మరియు మునిసిపల్ అప్రూవల్ కొలతలు 20x23=460 Sqft బిల్డింగ్‌ను అమ్మబడును. ✆ 8978227565, 9885690765.

FLAT FOR SALE
■ Tirupati Near Vaikuntapuram Arch LC Residency 1st Floor, South Face 1055 Sft, Fully Wood Work. ✆ 9542 70 6554, 73964 78833.

PLOTS FOR SALE
■ తిరుపతి, అన్నమయ్య సర్కిల్ నుండి 6 K.Mలో CPR & విష్ణు ప్రియా విల్లాస్, ఆరాధ్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్స్, శ్రీ చైతన్య కాలేజస్ దాటగానే C.రామాపురం వద్ద 100 Feet మెయిన్ రోడ్‌కు, జైన్ టెంపుల్ ప్రక్కన, శ్రీ పద్మావతి లీలాకృష్ణ గార్డెన్స్ Phase 1 నందు, అపార్ట్‌మెంట్, విల్లాస్, ఇల్లు కట్టుకునే Tudaఅప్రూవ్ లేఔట్ వెనుక మా Phase 2 నూతన వెంచర్ త్వరలో ప్రారంభం. Plots రిజర్వేషన్స్ జరుగుచున్నవి.7386143336.

BUSINESS SERVICE

BUSINESS OFFER
■ ద్వారకాఎంటర్‌ప్రైజెస్‌పేపర్ ప్లేట్ & LED బిజినెస్ పై ప్రతినెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం ఉచిత ముడిపదార్థాలు 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. 9310515624, 8800496710

Wanted
■ శ్రీకృష్ణ ఆటో ఫైనాన్స్ నందు పని చేయుటకు ఆటో డ్రైవింగ్ తెలిసిన ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ (M) కావలెను. అ: ఇంటర్/డిగ్రీ, జీ: 12000/- నుండి 15000/- తిరుపతి ✆ 7799601292
■ బజాజ్ ఎలక్ట్రానిక్ షోరూంలో ఆఫీస్ బాయ్స్ & ప్యాకింగ్ హెల్పర్&వెయిట్‌లిఫ్టర్‌గా లీలామహల్ సెంటర్&M.R.పల్లి దగ్గర వాయిస్& ఫీల్డ్ ఆఫీసర్ కావలెను.✆8179196300, 9989139239.
■ తిరుపతి APSRTC బస్టాండ్‌లోని పార్సిల్ కౌంటర్ నందు పనిచేయుటకు బాయ్స్ కావలెను. సంప్రదించండి సెల్: ✆ 8688818881.
■ కుర్చీలు కుట్టుటకు టైలర్స్ కావలెను. పీస్‌రేట్ ప్రకారం రోజుకి 15 నుండి 20 కుర్చీలు ఇవ్వబడును. (ఒక కుర్చీకి రూ.150–180). తిరుపతి. సెల్: 9182722085, 9885596713.
■ తిరుపతి బైరాగి పట్టెడలో ప్రముఖ హోటల్ నందు పనిచేయుటకు చైనీస్ మాస్టర్ (Chinese Master), టీ మాస్టర్ (Tea Master)కావలెను.✆ 90102 51116.
■ తిరుపతిలో నూతనంగా బస్టాండ్ దగ్గర ప్రారంభించిన హోటల్ నందు పనిచేయుటకు అనుభవం గల రూం బాయ్స్ వెంటనే కావలెను. జీతం: 11,000. ✆ 8801880415.
■ ప్రముఖ కంపెనీలో పార్ట్‌టైమ్ మ్యాన్యువల్ రైటింగ్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. వీక్లీ పేమెంట్స్ 3500rs. మీ పేరు, అడ్రస్ కాల్/వాట్సప్ చేయగలరు. 9502615217, 9059883584
■ గూడూరులో ఆథరైజ్డ్ మెయిన్ డీలర్ Prime TVS నందు పని చేయుటకు సేల్స్ మేనేజర్ కావలెను. Experience : 2 years. సెల్ : 96886 46496, 85422 97974.
■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 18K. Ph: 9160900024/ 9640400073
■ కష్టపడేవారికి VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15000-40000, ఫ్రీ రూమ్+భోజనం. Hyd. Ph: 7995984445

నాలుగులైన్ల ప్రకటనకు : రూ. 375/-
అదనపు లైనుకు : రూ . 90/-
ప్రతి ప్రకటనపై G.S.T 5% అదనం
Contact 9705444178 9951602970

గమనిక

కాషాయ జెండా.. కాసులే అజెండా

- హిందుత్వ నీడలో యథేచ్ఛగా అక్రమాలు
- స్వార్థ ప్రయోజనాలే లక్ష్యంగా అరాచకాలు
- తిరుపతి అభివృద్ధికి అడ్డుపడుతూ దుష్ప్రచారాలు
- శ్రీవారి సేవలపై సైతం రాజకీయాలు
- మాట వినని అధికారులకు బెదిరింపులు
- పబ్బం గడుపుకునేందుకు బ్లాక్‌మెయిళ్లు



సాక్షి, టాస్క్‌ఫోర్స్ : తిరుపతి నగరంలోని ఓ రాజకీయ నాయకుడు చేసే అరాచకాలు అన్నీ ఇన్నీ కావు. కాషాయ రంగు దుస్తులు ధరిస్తారు.. పెద్ద పెద్ద బొట్లు పెట్టుకుంటారు. హిందూ ధర్మాన్ని ఉద్ధరించడానికే తాను ఉన్నానని బాకా ఊదుతుంటారు. ఈ వేషాలన్నీ చిల్లర కోసమే. హిందుత్వ ముసుగులో సనాతన ధర్మానికే మచ్చ తెస్తున్న సదరు నాయకుడు. ఓ జాతీయ పార్టీలో చోటా లీడర్. టీటీడీ పాలకమండలి మాజీ సభ్యుడైన ఈ నాయకుడు.. ఇటు టీటీడీని, అటు శ్రీవారిని తన స్వప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటూ రాజకీయంగా, ఆర్థికంగా ఎదిగారు. తిరుపతిలో లాడ్జి, ట్రావెల్స్ వ్యాపారం చేస్తూ తిరుమల శ్రీవారి దర్శనాలను అడ్డుపెట్టుకుని ఆర్థికంగా ఆయన ఎలా బలపడ్డారో నగర వాసులకు, ఆ పార్టీ వారికి బాగా తెలుసు. అలాగే టీటీడీకి సంబంధించిన విషయాలను వివాదం చేస్తూ, వీలైతే వాటికి మతం రంగు పులిమి ఎలా పబ్బం గడుపుకుంటుంటారో తిరుపతి వాసులకు చెప్పాల్సిన అవసరం లేదు. తన సిఫార్సులకు టీటీడీ అధికారులు విలువ ఇవ్వని పరిస్థితి వస్తే చాలు.. వెంటనే శ్రీవారి ఉద్ధరణ, భక్తుల ప్రయోజనాలు ఆయనకు గుర్తుకు వస్తాయి. ఓ పదిమందిని వెనకేసుకుని మూడు ధర్నాలు, ఆరు ప్రెస్ మీట్లు పెట్టేస్తారు. టీటీడీ అధికారులను లొంగదీసుకునేందుకు బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడుతూ ఉంటారు.

అభివృద్ధికి అడ్డుపుల్ల

తిరుపతి నగర అభివృద్ధికి టీటీడీ బడ్జెట్‌లో 1 శాతం నిధులు వెచ్చించాలని ఇటీవల ధర్మకర్తల మండలి తీర్మానం చేసిన విషయం తెలిసిందే. తిరుపతి నగరంలో 42 శాతం ఆస్తులు టీటీడీకి చెందినవే ఉన్నాయి. రోజూ లక్ష మంది భక్తులు తిరుపతిలో దిగే తిరుమలకు వెళుతున్నారు. టీటీడీ బోర్డు తీసుకున్న ఈ నిర్ణయాన్ని తిరుపతి వాసులందరూ స్వాగతించారు. ఈ క్రమంలోనే మున్సిపల్ కార్పొరేషన్ సైతం టీటీడీ ఆస్తులపై నామమాత్రపు పన్ను మాత్రమే వసూలు చేస్తోంది. అలాంటప్పుడు భక్తులకు మెరుగైన వసతులు కల్పించేందుకు, నగరాభివృద్ధిలో భాగస్వామ్యమయ్యేందుకు ఏటా బడ్జెట్లో రూ.35 నుంచి రూ.40 కోట్లు ఇస్తే తప్పేంటి? అని తిరుపతి వాసులు ప్రశ్నిస్తున్నారు. అయితే సదరు నేత దృష్టిలో మాత్రం ఇది చాలా పెద్ద తప్పుగా కనిపించింది. అందుకే ఈ నిర్ణయంపై అనేక ఫిర్యాదులు చేశారు. రాజకీయ ప్రాపకం కోసం టీటీడీ మీద బురదజల్లేందుకు తెగించారు.

దేవుడి నిధులు మున్సిపల్ కార్పొరేషన్‌కు ఎలా ఇస్తారని గల్లీ నుంచి ఢిల్లీ వరకు నానా యాగీ చేశారు. మొత్తానికి విజయవంతంగా మోకాలడ్డేశారు. తిరుపతి అభివృద్ధికి టీటీడీ నిధులు ఖర్చు చేయవచ్చునని చట్టంలో స్పష్టంగా ఉన్నా.. సదరు నేత రాజకీయ దురుద్దేశంతోనే అడ్డుపుల్ల వేశారు.

పారిశుద్ధ్యం పైనా రాజకీయమే!

తిరుపతి నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ ప్రయత్నించారు. ఇందులో టీటీడీని భాగస్వామ్యం చేయాలని ప్రతిపాదించారు. ఈ మేరకు తిరుపతిని సుందరంగా, పరిశుభ్ర నగరంగా తయారు చేయడంలో తన వంతు పాత్ర పోషించేందుకు టీటీడీ సైతం ముందుకు వచ్చింది. తద్వారా తిరుపతిలోని ప్రధాన రహదారులే కాకుండా సందు, గొందుల్లో కూడా చెత్త కనిపించకుండా చేయగలిగే వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధం చేసింది. ఇదంతా ఇష్టం లేని వివాదాస్పద నేత దీనిపై హైకోర్టులో కేసు వేసి దీనికీ అడ్డుపడ్డారు.

ఫిర్యాదుల పేరిట బ్లాక్‌మెయిల్

తిరుమలలో శిథిలావస్థకు చేరిన పార్వేట మండపాన్ని టీటీడీ ఈఓ ధర్మారెడ్డి నేతృత్వంలో అధికారులు అద్భుతంగా పునర్నిర్మించారు. అప్పటి వరకు మీనమేషాలు లెక్కించిన చోటా నాయకుడు మళ్లీ వివాదాలకు తెరతీశారు. శ్రీవారి దర్శనానికి తాను ఇచ్చే సిఫార్సు లేఖలకు అడ్డులేకుండా చేసుకునేందుకు ఫిర్యాదుల పేరిట బ్లాక్‌మెయిల్‌కు దిగారు. టీటీడీని టార్గెట్‌గా చేసుకుని అర్థం లేని ఆరోపణలతో మీడియాలో గగ్గోలు పెట్టారు. పురావస్తుశాఖ అనుమతుల పేరుతో నానా యాగీ చేశారు. అయితే ఈ విషయాలను టీటీడీ అధికారులు లెక్కచేయలేదు. ఇక అప్పటి నుంచి టీటీడీ బోర్డు, అధికారులపై ఆయన విషం కక్కుతూనే ఉన్నారు. ఇప్పటికైనా సదరు నేత బుద్ధి తెచ్చుకుని దేవుడితో ఆటలు ఆపకపోతే తగిన ఫలితం అనుభవిస్తారని తిరుపతి వాసులు హెచ్చరిస్తున్నారు.

చీకటి ఒప్పందం?

తిరుపతిలో శ్రీనివాస సేతు నిర్మాణానికి రూ.500 కోట్లకు పైగా టీటీడీ నిధులు ఇవ్వాలని అప్పటి టీడీపీ, బీజేపీ కలయికలోని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ఇందుకు అంగీకారం తెలుపుతూ నాటి పాలకమండలి సమావేశంలో తీర్మానం చేసింది. అప్పటి వరకు మిన్నకున్న ఆ నేత సదరు తీర్మానానికి వ్యతిరేకంగా హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. తర్వాత కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులతో చీకటి ఒప్పందం కుదుర్చుకుని తన పిటిషన్‌ను ఉపసంహరించుకున్నారు. దీని వెనుక కరెన్సీ కట్టలు చేతులు మారాయనే వార్తలు అప్పట్లో పెద్ద ఎత్తున వినిపించాయి. కాంట్రాక్టు సంస్థ నుంచి నిజంగా డబ్బులు తీసుకోక పోతే కేసు ఎందుకు వెనక్కు తీసుకున్నారు? ఇప్పటిలాగే అప్పుడు కూడా రోడ్లమీదకు వచ్చి ఎందుకు చొక్కాలు చించుకోలేదు? అని తిరుపతి వాసులు ప్రశ్నిస్తున్నారు.